జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :105 పేజీలు 8 వెల : 5 శనివారం 24 జనవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



## నేతాజా ప్రాతఃస్మరణీయుడు

**నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్**

అమరావతి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. నేతాజీ పోరాట పటిమ దేశ పౌరుషానికి ప్రతీకగా నేటికీ చెప్పుకుంటున్నామని, స్వాతంత్యం÷-ర కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు నేతాజీ అంటూ ఎక్స్‌లో సీఎం, మంత్రి పోస్టు చేశారు.'ఆజాద్ హింద్ ఫౌజ్' ఏర్పాటు చేసి భరత మాత దాస్య శృంఖలాలను తెంచేందుకు నిర్విరామ కృషి చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. ఆయన 129వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. ఆయన పోరాట పటిమ దేశ పౌరుషానికి ప్రతీకగా ఈనాటికీ చెప్పుకుంటున్నామంటే అది ఆయన ప్రత్యేకత. భారత జాతి కోసం ప్రాణాలకు తెగించి పోరాడతానని ప్రతిజ్ఞ చేసి కార్యాచరణలో చూపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనకు ప్రాత:స్మరణీయుడు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. నేతాజీ సేవలను

స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు మంత్రి నారా లోకేశ్. 'ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి భారతదేశ స్వాతంత్య్రం కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాను' అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.



- ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి
- చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి
- రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి
- బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

అమరావతి: రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి పోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు.



2లో..

## మిథున్ రెడ్డికి ముగిసిన ఇడి విచారణ



2లో..

## కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు

నిందితుల్లో 12మంది టిటిడి ఉద్యోగులు

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం**

**వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల**

ఒంగోలు: నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం వి ా ి ౦ ి యి ా త ో ని వ్ ు ల . రా వ ూ నా య ు ు డ ు మాట్లాడుతూ ?. వారం రోజులలో



సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ

చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

----------------

# మేడారంలో జనజాతర

**భారీగా తరలి వస్తోన్న జనం**

**ప్రత్యేక రైల్ళను నడపనున్న దక్షిణమధ్య రైల్వే**



వరంగల్:సమ్మకక్క సారలమ్మ జాతరకు మేడారం జనసంద్రంగా మారుతోంది. జాతర ప్రారంభానికి ముందు జనం తండోపతండాలుగా వస్తున్నారు. వాహనాల రద్దీ పెరిగింది. ఇప్పటికే ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇప్పుడు దక్షిణమధ్య రైల్వే కూడా వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, కాజీపేటల వరకు ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు దక్షిణమధ్య రైల్వే మేడారం జాతర ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నడుపనుంది. రాష్ట్రంలోని సికింద్రాబాద్, మంచిర్యాల్, సిరిపూర్‌కాగజ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాల నుంచి మేడారం జాతర ప్రత్యేక రైళ్లు వరంగల్, కాజీపేటల వరకు నడుస్తాయని దక్షిణమధ్య రైల్వే ముఖ్య పౌరసంబంధాల అధికారి ఎ.శ్రీధర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు నడిచే మేడారం జాతర ప్రత్యేక రైళ్లు పూర్తిగా అన్ రిజర్వుడ్ జనసాధారణ రైళ్లని జాతర వెళ్లే భక్తులు ఈ రైళ్లను వినియోగించుకోవాలని కోరారు. ఇవి ఆయా మార్గాల్లోని అన్ని స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. ఈనెల 28, 30, ఫిబ్రవరి 1 తేదీల్లో సికింద్రాబాద్ -మంచిర్యాల్- సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు కాజీపేట మీదుగా కాజీపేట మీదుగా నడుస్తాయి. సికింద్రాబాద్- మంచిర్యాల్ రైలు(07495) ఉదయం 5.45 గంటలకు సికిందరాబాద్‌లో బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 1.30 గంటలకు మంచిర్యాల్ చేరుకుంటుంది. తిరిగి అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు మంచిర్యాల్-సికిందరాబాద్ రైలు (07496) మంచి ర్యాల్‌లో బయలుదేరి రాత్రి 8 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికిందరాబాద్ చేరుకుంటుంది. నెల 29, 31 తేదీల్లో సికింద్రారాబాద్-సిరిపూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ మేడారం (07497/07498) ప్రత్యేక రైళ్లు నడుస్తాయి, ఈ తేదీలలో మేడారం జాతర ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుంచి ఉదయం ఉదయం 5.45 గంటలకు బయలుదేరి ఉదయం 8.45 గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 2 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్ చేరుకుంటాయి. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు సిరిపూర్ కాగజ్‌నగర్‌లో బయలుదేరి రాత్రి 7.45 గంటలకు కాజిపేటకు, రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటాయి. నిజామాబాద్-వరంగల్- నిజామాబాద్ మేడారం జాతర ప్రత్యేక రైలు (07498/07499) ఈ నెల 28 నుంచి 31 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ రైళ్లు నిజామాబాద్‌లో ఉదయం 7.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు

వరంగల్ చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2.40 గంటలకు వరంగల్‌లో బయలుదేరి అదే రాత్రి 10.30 గంటలకు నిజామాబాద్ చేరుకుంటాయి. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఖమ్మం-కాజీపేట-

ఖమ్మం మేడారం ప్రత్యేక రైళ్లు (07503/07504) ఉదయం 10 గంటలకు ఖమ్మంలో బయలుదేరి మధ్యాహ్నం 12.50 గంటలకు కాజీపేట చేరుకుంటాయి. తిరిగి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాజీపేటలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ఖమ్మం చేరుకుంటాయి. ఆదిలాబాద్-కాజీపేట (07501)మేడారం జాతర ప్రత్యేక రైలు ఈ నెల 28న రాత్రి 11.30 గంటలకు ఆదిలాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు (29 తేదీ) ఉదయం 11.45 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. అలాగే కాజిపేట- ఆదిలాబాద్ (07502)మేడారం ప్రత్యేక రైలు ఈ నెల 29వ తేది మధ్యాహ్నం 1.15 గంటలకు కాజీపేటలో బయలుదేరి మరుసటి రోజు (30వ తేదీ) తెల్లవారు జామున 4 గంటలకు ఆదిలాబాద్ చేరుకుంటుంది.

ఉదయం

## ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

హైదరాబాద్:మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.

బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో టాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కూకట్ పల్లి లో ఎన్ఎస్ఆర్ గార్డె÷న్స్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ప్రజలు

ట్రాఫిక్ నిభందానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు. వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు, యువత మహిళల ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సూరారంలోని నార్త్ సిటీ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసర చన, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గా÷-డ్గ÷న్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్‌బీ కాలనీలలో బ్లాక్ స్పాట్‌లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, 'పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్‌టీఓ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్యాహించారు.

## మేడారం జాతరకు రూ.3.70 కోట్ల కేంద్ర నిధులు



న్యూఢిల్లీ: ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క - సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది.

# అవినీతి ఊబిలో కాంగ్రెస్ సర్కారు



హైదరాబాద్: లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని

# వ్యవసాయం ఓ విజ్ఞానం



ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్ధమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రొసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో

నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ



కరీంనగర్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు.

మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారిశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్



హైదరాబాద్‌సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే

## మిథున్ రెడ్డికి ముగిసిన ఇడి విచారణ

హైదరాబాద్: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహించిన విచారణ ముగిసింది. దాదాపు ఏడు గంటల పాటు ఈడీ అధికారులు ఆయనను ప్రశ్నించారు. ఈ విచారణ సందర్భంగా పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక వివరాలు సేకరించినట్లు సమాచారం.యితే.. ఏపీ లిక్కర్స్ స్కామ్‌కు సంబంధించిన అంశాలపై కోర్టు ఉత్తర్వులు ఉన్నందున తానేమీ మాట్లాడలేనని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. లిక్కర్స్ స్కామ్‌కు సంబంధించి ఇప్పటికే పలువురు నేతలపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఈడీ దర్యాప్తు మరింత కీలకంగా మారింది.

## కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

అమరావతి:తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమిషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది.

నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర

పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది. ఫలితంగా శ్రీవారి ప్రసాదం లడ్డూ నాణ్యత దెబ్బతిన్నదని.. అప్పట్లో భక్తులు దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని సిట్ పేర్కొంది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# రాబోయే తరానికి ఒక విజన్ ఉన్న నాయకుడు

ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప



**కౌతాళం ఉదయం న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాబోయే తరానికి ఒక విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్ అని ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కోసం మీరు చూపిస్తున్న చొరవ భావి తరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు సాగిస్తున్న ప్రయాణం అద్భుతం. ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్?ను అగ్రపథాన నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటీడవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని అన్నారు. జన్మదిన సందర్భంగా స్థానిక నివాసములు కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లకు జామెంట్రీ బాక్స్ మరియు పరీక్ష ప్యాడ్ బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, కురుగోడ్,కాశీ విశ్వనాథ్,శేఖర్, రంగస్వామి, మంజు,రహిమాన్, రాజబాబు,సిద్దు, కోడిగుడ్ల రామాంజి, డెంగీ రఘురాం,చిరంజీవి,బుగ్గి నాగప్ప, పింజారి నబి బీజేపీ రామచంద్ర, ఉమేష్ గౌడ్, జనసేన నాయకులు భాషా,సులేకేరి, హనుమంత రెడ్డి,శివరామరెడ్డి,మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రివర్యులు నారాలోకేష్ జన్మదిన వేడుకలు

**నందవరం (ఉదయం న్యూస్)**




మండల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కాశీంవలి ఆధ్వర్యంలో మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు కేట్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు,చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నందవరం మండల అధ్యక్షులు కాశీంవలి మాట్లాడుతూ ఎన్నో అవమానాలను,అవరోధాలను ఎదుర్కొని యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారన్నారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు అనేక కంపెనీలను ఒప్పించి పరిశ్రమలను తీసుకురావడంలో లోకేష్ పాత్ర అభినందనీయమని అన్నారు. తాత స్వర్గీయ నందమూరి తారకరామారావు తో పాటు తండ్రి గారైన సీఎం నారా చంద్రబాబు నాయుడు తగ్గ తనయుడిగా తనదైన శైలిలో పార్టీని,పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న మంత్రి నారా లోకేష్ కి మండలం టీడీపీ నాయకులు, వెంకటరామరెడ్డి, దావీద్, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్ మాచపురం బడే సాబ్ వలి పొనగల్ లక్ష్మీకాంత్ రెడ్డి కార్యకర్తలు,ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నందవరం మండల పరిధిలో గల అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# జిల్లా అధికారుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**కౌతాళం ఉదయం న్యూస్::**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కర్నూలు జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ డాక్టర్ ఎల్ భాస్కర్ గారిచే మరియు జిల్లా పరిపాలన అధికారి శ్రీమతి కె అరుణ చేతులమీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ , జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్, సీనియర్ కార్యాలయ సహాయకుడు మహమ్మద్ గౌస్ భాష, ఎస్ కరుణాకర్, ఫైరోజ్ భాష, డి అశోక్ మరియు నాలుగో తరగతి కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# మండల ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు

**కడప బ్యూరో (బ్రహ్మంగారి మఠం )ఉదయం ప్రతినిధి**



శుక్రవారం వసంత పంచమి శుభ సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం,వివేకం,విద్య,సంగీతం,కళలకు ప్రతీకగా నిలిచే ఈ వసంత పంచమి శుభ సందర్భంలో ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులు విద్యార్థినీ,విద్యార్థులపై ప్రసరింప చేయాలని,అలాగే యువత,ప్రజలందరూ జ్ఞానమార్గంలో ముందుకు సాగాలని,సమాజం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

**కడప బ్యూరో(బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రవారి ఆజ్ఞ మేరకు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం,ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను శ్రీ శ్రీ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వాములవారి ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. శుక్రవారం భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,అమ్మవారి రథోత్సమును అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో కేశవ పూజారి,పూజారి మిథున్,సిబ్బంది నాగలింగా చారి ఆదాని వెంకట్ నారాయణ,పవన్ కుమార్ గౌడ్,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# ప్రధానమంత్రి స్వనిది

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ..ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రధానమంత్రి స్వనిది కింద చిరు వ్యాపారులకు చెక్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన 299 మంది లబ్ధిదారులకు 38 లక్షల రూపాయలు క్రెడిట్ కార్డు ద్వారా అందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు... కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గురించే ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని అందులో ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తుంది అని, గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేవారు కాదని ఈ ప్రభుత్వం అలా కాదని మహిళలు ముందుకు వచ్చి వారి సొంత కష్టంతో నిలబడ్డానికి ఎన్నో విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ఈరోజు మన మంత్రి నారా లోకేష్ అన్న గారి జన్మదిన సందర్భంగా ఈ చెక్కులు పంపిణీ చేయడం అనేది చాలా సంతోషంగా ఉందని, ఆళ్లగడ్డ ప్రజలు మరియు మా తరపున నారా లోకేష్ అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ వీరనారాయణ రెడ్డి

విద్యార్థినీల గైర్హాజరు పై హెడ్మాస్టర్ కు మందలింపు

**కడప బ్యూరో బ్రహ్మంగారిమఠం (ఉదయం ప్రతినిధి)**



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ గోవిందమాంబ బాలికల పాఠశాలను శుక్రవారం బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల గైర్హాజరు పై హెడ్ మాస్టర్ తో చర్చించడం జరిగింది. పాఠశాల ప్రారంభం అయ్యి వారం గడచినా కూడా విద్యార్థినులు హాజరు కాకపోవడంపై ఆయన ప్రధానోపాధ్యాయురాలిని మందలించడం జరిగింది. తక్షణమే విద్యార్థిని వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వెంటనే వారి పిల్లలను పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెడ్మాస్టర్ కు సూచించారు. కార్యక్రమంలో మండల ఎంఈఓలు 1,2 పుల్లయ్య,వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ బ్రహ్మయ్య,శీలం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



శుక్రవారం మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్రహ్మంగారిమఠం మండల తెదేపా అధ్యక్షుడు చెన్ను పల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, ముడుమాల సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి,నాయకులు పూజా శివ,జయ రామ నాయుడు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్వర్టుపై రక్షణ గోడనిర్మించండిసార్



**ఉదయం న్యూస్ దొర్నిపాడు**

దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు.కంపమల్ల హరీవరం ప్రధానరహదారిలో క్రిష్టిపాడు గార్దివంక్క కల్వర్టుపైరక్షణ గోడ నిర్మించలని ప్రజలు కోరుతున్నారు కల్వర్టుకు ఇరువైపుల రక్షణగోడలులేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంట్టున్నాయని వాహనచోధకులు ప్రయానికులు ఆధోలన చెందుతున్నారు ఈకల్వర్టును సమాంతరంగా ఏర్పాటుచేశారు ధోర్నిపాడు కేసికెనాల్ నుండినిత్యంనీరుపారుతుఉంట్టుంది వర్షంపడితే కల్వర్టు పైనీరుచేరి పారుతుండడంతో వహనఛోధకులకు రోడువెడల్పుఅంత్తు పట్టకతరుచు ప్రమాదాలు బారినపడుతుఉన్నారు ఇదివరకు వరిగడ్డి ట్రాక్టర్లు శనగ ట్రాక్టర్లు ధారిపైనీరు ప్రవహిస్తుఉండడంతో రోడ్డును అచనవెయలేక దింతో ట్రాక్టర్లు భైకులు అటోలు వంక్కలో పడిపోతున్నాయి ఇలాంట్టి సంఘటనలు పునరావరుతంకాకుండ్డ కల్వర్టుకు ఇరువైపుల రక్షణ గోడలు ఏర్పాటు చయలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు

# జాతీయ ఓటర్స్ దినోత్సవం పై ప్రతిజ్ఞ

**కడప బ్యూరో బ్రహ్మంగారిమఠం (ఉదయం ప్రతినిధి)**



16వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోవిందమాంబ బాలికల హైస్కూల్ నందు(బూత్ నెంబర్ -240)బి.ఎల్.ఓ.రవికుమార్ సీనియర్ సిటిజన్ కు,కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి సన్మానించడం జరిగింది. అనంతరం బూత్ లెవెల్ అధికారి,సీనియర్ సిటిజన్ లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ లు 1-2 పుల్లయ్య,వెంకటేశ్వర్లు,వార్డ్ మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య,తిప్పన పండిట్ వీర మోహన్,తిప్పన చిన్న పోలయ్య,శీలం నరసింహ,బోలా శ్రీను,వజ్రాల రమణ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ఉద్యమాలపై కూటమి ప్రభుత్వం నిర్బంధం ఆపాలి.

రైతు ఉద్యమ నాయకుడు అప్పలరాజు పై పీడి యాక్ట్ ను రద్దు చేయాలి.

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ప్రజా సమస్యలు పై పోరాడుతున్న నాయకులపై కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్బంధం మోపుతున్నదని, బలవంతపు భూసేకరణ ఆపాలని పోరాడుతున్న అనకాపల్లి రైతు సంఘశీ జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పిడి యాక్ట్ పెట్టి జైలులో నిర్బంధించడం దుర్మార్గకరమని, బ్రహ్మంగారిమఠం మండలంలోని సుందరయ్య భవనంలో పోస్టల్ విడుదల చేయడం జరిగింది
ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ....

రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి యం అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పిడి చట్టం కేసును వెంటనే ఉపసంహరించి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై కృషి చేస్తున్న ఆయన పై తప్పుడు కేసులు బనాయించి చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల ప్రయోజనాలు మరియు భూములు కోల్పోతున్న పేదలు మరియు అసైన్డ్? భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీన వర్గాల వారు మరియు వృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారుల ప్రయోజనాలు కోసం ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుత పద్ధతుల్లో పోరాడుతున్న ప్రజలను భయభ్రాంతులను చేసేందుకే అప్పలరాజుపై దుర్బుద్ధితో అక్రమ పిడి చట్టం కేసు నమోదు చేశారని స్పష్టం అవుతున్నదన్నారు. ఫార్మా లాబీ కార్పొరేట్లు ను సంతృప్తి పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడడం గర్హనీయం. కార్పొరేట్ల లాభాల కోసం సముద్ర తీరాన్ని, పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలను ఎండగడుతూ రాజ్యాంగం ప్రకారం వ్యవహరించాలని ప్రజలను చైతన్య పరుస్తూ సమీకరిస్తున్నారే తప్ప ఆయన ఏ రకంగాను ఎవరిపైనా గూండా గిరి చేయలేదని గమనించాలి. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి భూసేకరణకు అడ్డుపడేవారిపై పిడియాక్టు ప్రయోగించమని బహిరంగా ఆదేశించారు. దాని ప్రకారమే అనకాపల్లి జిల్లా కలెక్టర్? కనీసం ఆయనపై ఇప్పటి వరకు ఉన్న కేసుల స్వభావం పరిశీలించకుండా సంతకం పెట్టి ఆర్డర్? జారీ చేయడం అసమంజసం ఇటీవల తెలంగాణాలో చట్టవిరుద్ధంగా పిడియాక్టు అనేక మందిపై ప్రయోగించడాన్ని సుప్రీం కోర్టు తప్పుబడుతూ, కొన్ని మార్గదర్శక సూత్రాలను విడుదల చేసిందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. ప్రజల కోసం పనిచేస్తున్న అప్పలరాజుపై చట్టవిరుద్ధంగా బనాయించిన అక్రమ పిడి చట్టం కేసును ఉపసంహరించి, వెంటనే విడుదల చేయాలని.

# చిరు వ్యాపారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రధానమంత్రి స్వనిది కింద చిరు వ్యాపారులకు చెక్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.
ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన 299 మంది లబ్ధిదారులకు 38 లక్షల రూపాయలు క్రెడిట్ కార్డు ద్వారా భూమా అఖిలప్రియ అందించారు. కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గురించే ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని అందులో ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తుంది అని, గత ప్రభుత్వంలో ఎక్కడా కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేవారు కాదని ఈ ప్రభుత్వం అలా కాదని మహిళలు ముందుకు వచ్చి వారి సొంత కష్టంతో నిలబడ్డానికి ఎన్నో విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.
మన మంత్రి నారా లోకేష్ అన్న జన్మదిన సందర్భంగా ఈ చెక్కులు పంపిణీ చేయడం అనేది చాలా సంతోషంగా ఉందని ఆళ్లగడ్డ ప్రజలు మరియు టీడీపీ పార్టీ తరపున నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కేక్ కట్ చేయడం జరిగింది.

# వరుణ్ హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**కడప బ్యూరో(బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మండల కేంద్రంలోని వరుణ్ హైస్కూల్లో ఇవి రమణారెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో శ్రీ సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటం పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి అమ్మవారి శ్లోకాలను చదివారు. ఈ కార్యక్రమానికి వేద పండితులు శ్రీ పవన్ కుమార్ స్వామి పూజలు నిర్వహించి శ్రీ సరస్వతి దేవి అమ్మవారి ఆశీస్సులు విద్యార్థి విద్యార్థులకు ఉండాలని ఆయన దీవించారు. విద్యార్థి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు రామయ్య, నాగార్జున, రామచంద్రా రెడ్డి, ఓబులపతి,రవికాంత్ రెడ్డి,బాల సుబ్బయ్య ఉపాధ్యాయునిలు కళ్యాణి, సౌజన్య,సుభాషిణి,శ్రీవాణి,సునీత, భారతి పాల్గొన్నారు.

# రామాపురం గ్రామంలో ఆత్మహత్యలపై అవగాహన కార్యక్రమం...

**అవుకు జనవరి 23 ఉదయం న్యూస్**



అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం నాడు టిడిపి మండల అధ్యక్షుడు ఐ ఉగ్రసేనారెడ్డి ఆత్మహత్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా యువతీ యువకులు క్షణిక ఆవేశంలో పేడరంగు నీళ్ళు తాగి ఆత్మహత్య చేసుకోవద్దని మానవుని జీవితం చాలా విలువైనదని ఒకసారి పోతే అది మళ్ళీ తిరిగి రాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజలలో మార్పు రావాలని క్షణిక ఆవేశంలో ఆత్మహత్య చేసుకోవద్దని ఐ ఉగ్రసేనారెడ్డి రామాపురం గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# రాయచోటిలో ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

**రాయచోటి ,జనవరి 23: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు రాయచోటి పట్టణంలోని మండిపల్లి భవన్?లో మంత్రి నారా లోకేశ్ గారి జన్మదిన వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేయనున్న కార్యకర్తలు,ప్రజల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే సంబేపల్లి, చిన్నమండెం, రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, సుండుపల్లి, వీరబల్లి మండలాలలో లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న దీప బ్లడ్ బ్యాంకు నిర్వాహకులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అత్యంత ఘనంగా విజయవంతం అయిన మెగా బ్లడ్ బ్యాంకు కు సహకరించిన దీప బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు మంత్రివర్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.
ఈ రక్తదాన శిబిరంలో 500 మంది దాతలు రక్తం దానం చేశారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని మండిపల్లి భవన్ నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలకు మంత్రివర్యులు స్వయంగా భోజనం వడ్డించారు.అనంతరం ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మంత్రివర్యులు ధన్యవాదాలు తెలిపారు...రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మండిపల్లి భవన్ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు సంఘీభావం తెలిపారు.జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు లోకేష్ జన్మదిన వేడుకలలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి గారు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి టిడిపి నాయకులు,కార్యకర్తలు,టిడిపి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై లోకేష్ గారి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి మరియు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణం, ఎస్ ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్ నందు ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్నిరాంప్రసాద్ రెడ్డి ప్రారంభించి. మొదటిగా మంత్రివర్యులు రక్తదానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమానికి జిల్లాలోని యువత తరలివచ్చారు. రాయచోటి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రివర్యులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు అన్ని వసతులతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మంత్రి నారా లోకేష్? కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. రాయచోటిలో మంత్రి మండిపల్లి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, సేవా కార్యక్రమాలు ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం పనిచేసే నిరంతర కృషీవలుడు లోకేష్ – రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యాప్?పై నిలబెట్టే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు ప్రజల ఆశీర్వాదంతో నారా లోకేష్ మరింత ఉన్నత విజయ శిఖరాలను అధిరోహించాలి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిరాయచోటిలో రక్తదానం చేసిన మంత్రికి సర్టిఫికెట్ అందజేస్తున్న వైద్యులు

## భారత స్వాతంత్ర్య సమరయోధుడు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ హింద్ పౌజ్ నేత జైహింద్ స్ఫూర్తిదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ దివాస్ గా నేడు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా అపుస్మా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి వీర రాఘవయ్య మరియు ఆళ్లగడ్డ ఆవోప సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బయ్య మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం నేతాజీ చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై నేతాజీ కి జై హో భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ జయంతి తప్ప వర్ధంతి లేని స్వాతంత్ర సమయుధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర భారతం మన స్వప్నంగా బలంగా నమ్మి ప్రతి భారతీయుడు ఒక సైనికుడిగా మారి భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించాలని నాకు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని అందిస్తాన్ని పిలుపునిచ్చి ఆచరణ దిశగా ఆజాద్ హింద్ పౌచ్ నేతగా భారత సైన్యాన్ని తయారు చేసుకుని సింగపూర్ నుండి జర్మనీ దౌత్య సహకారంతో చలో ఢిల్లీ పిలుపుతో బ్రిటిష్ వారిని వణుకు పుట్టించి మన దేశము నుండి బ్రిటిష్ వారిని తరిమి కొట్టాలని పిలుపు బ్రిటిష్ వారిని గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో ఒక కీలక ఘట్టంగా మారి స్వేచ్ఛ ఎవరినుండి ఇవ్వబడదు మనకు మనమే తీసుకోవాలి అన్న ప్రేరణ దేశభక్తి రగిలించింది నేతాజీ పరాక్రమం ధైర్యం సంకల్పం దేశభక్తి నిలువెత్తు రూపం సుభాష్ చంద్రబోస్ వారి జీవిత చరిత్ర దేశభక్తి నేటి విద్యార్థులకు ఆదర్శం ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య మరియు జీవీ సుబ్బయ్య మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ శౌర్యం దేశభక్తి నేటి యువతకు ఆదర్శం అన్నారు

## అరకులోయ లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**రాబోయే తరానికి విజన్ ఉన్న నాయకుడు విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను దొర**

**అరకులోయ ఉదయం న్యూస్ :**



ఆంధ్ర రాష్ట్రానికి రాబోయే తరానికి విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్ అని అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కోసం మీరు చూపిస్తున్న చొరవ భావి తరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు సాగిస్తున్న ప్రయాణం అద్భుతం. ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్?ను అగ్రపథాన నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న అవమానాలు ఆవరోధలు ఎదుర్కొన్ని యువగళం పాదయాత్రపూర్తి చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించరన్నారు తాత స్వర్గీయ నందమూరి తారక రామారావు తో పాటు తండ్రి గారైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తగ్గ తనయుడుగా తనదైన శైలి లో పార్టీని పాలనను కొనసాగిస్తుయువ నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటీవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని అన్నారు. జన్మదిన సందర్భంగా కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు లోకోయ్ మహాదేవ్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడుసోవెరీ.సుబ్బారావు దుంబ్రిగూడ కిలో ఆనందరావు పెదబయులు కొండయ్య ముంచింగిపుట్ సన్యాసమ్మ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టి బాబురావు తుడుం సుబ్బారావు కొములునాయుడు పెదలబుడు సర్పంచ్ పెట్టేలి దాసుబాబు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో విద్యార్థులచే ఓటర్స్ డే ప్రతిజ్ఞ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**




సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర మరియు స్థానిక మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే ఓటర్స్ డే సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హుస్సేన్ భాష అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తహసీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థులు ఓటు హక్కును తప్పక నమోదు చేసుకుని, 100% ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను మరియు ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్రను వివరించారు. ఓటర్స్ డే సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వకృత్వ మరియు వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి గారు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజన్న, ఇందిరా ప్రియదర్శిని, పూర్ణేశ్వరరెడ్డి, షాహిదా, డాక్టర్ కిరణ్ కుమార్, మండల రెవెన్యూ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటీ శ్రీ సిద్దేశ్వర జాతర ఉత్సవాలు ప్రారంభం.





### స్వామి అమ్మవారు కంకణ ధారణతో జాతర ఉత్సవాలు షురూ.

### చురుగ్గా సాగుతున్న జాతర ఉత్సవాల ఏర్పాట్లు.

**హోళగుంద, ఉదయంన్యూస్**

మండల కేంద్రంలో స్వయంభువుగా వెలసిన మండల ప్రజల ఆరాధ్యదైవం శ్రీ సిద్దేశ్వర సిద్దమ్మల జాతర ఉత్సవాలు నేటి నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం అవుతాయని ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ తెలిపారు.జాతర ఉత్సవాల్లో భాగంగా అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నట్లు తెలియజేశారు.
?శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ చరిత్ర ఇలా...
మండల కేంద్రంలో స్వయంభుగా కొలువైన మరియు నిత్యం ప్రజలచే విశేష పూజలు అందుకుంటున్న శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం వెనుక 400 సంవత్సరాల చరిత్ర కనిపిస్తుంది.ఈ రథోత్సవం నిర్వహణను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ కుటుంబ సభ్యులు గత కొన్ని వందలాది సంవత్సరాలుగా తమ సొంత ఖర్చులతో ఉత్సవాలను ఘనంగా ఎలాంటి



లోటుపాట్లు లేకుండా జరుపుతారు.పూర్వకాలం నుంచి ఆలయ ధర్మకర్త వంశికులైన కొత్రెగౌడకు కలలో శ్రీ సిద్దేశ్వర స్వామి కనిపించి తాను కొండ గుహలో స్వయంభువుగా వెలిసి ఉన్నానని తనకు ఆలయం నిర్మించి పూజలు జరపాలని చెప్పగా మరుసటి రోజు ప్రస్తుతం ఉన్న ఆలయ ప్రదేశానికి వెళ్లి వెతకగా అక్కడ గుహ ప్రాంతంలో స్వయంభువుగా వెలిసిన ఈశ్వరలింగం కనిపించడంతో ఆశ్చర్యలతో పరవశించి ఆలయం నిర్మించారు.అప్పటి నుండి పూజలు నేటి వరకు జరుగుతూనే ఉన్నాయి.కొత్రే గౌడ ఆలయాన్ని నిర్మించగా ఆయన కుమారుడు అమర గౌడ్ ఆలయ ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ ఆలయ గోపురాన్ని 165 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి రథోత్సవాన్ని తయారు చేయించి మాఘ శుద్ధ దశమి రోహిణి నక్షత్రం నాడు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తుంది.అంతేకాకుండా నాటి బ్రిటిష్ గవర్నమెంట్ నందు కూడా వీరి కుటుంబీకులు ఎన్నో సేవలు అందిస్తూ ఉండడంతో అప్పటి బ్రిటీష్ యువరాణి వీరికి "రాజా" అనే బిరుదును కూడా బహుకరించినట్లు చరిత్ర చెబుతోంది.మరియు రథోత్సవ వేడుకలకు గ్రామాల్లోని భక్తులతో పాటు ఇతర గ్రామాల్లోనీ ప్రజలు,ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి రథోత్సవంతో పాటు లంక దహన కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుకోవటం ఇక్కడి విశేషం.
?జాత్ర ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు.
నేటి నుంచి జరిగే శ్రీ సిద్దేశ్వర స్వామి జాత్ర మహోత్సవాలకు భక్తులకు ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.
?ఉత్సవాల వివరాలు ఇలా...
నేడు శ్రీ సిద్దేశ్వర సిద్దమ్మల కంకణ ధారణ,26న నంది ఉత్సవం,27న గజోత్సవం, 28న మహారథోత్సవం, 29న లంక దహనం,30న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

## బద్వేల్ లో పోటా పోటీగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ లో శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు గతంలో ఎప్పుడు లేని విధంగా నిర్వహించారు తెలుగుదేశంలోని రెండు వర్గాలు వేరువేరుగా ఈ వేడుకలు జరిపించారు అలాగే పట్టణంలో వేరువేరుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున కేకు కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచి పెట్టారు ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ యువగలం పాదయాత్రతో నారా లోకేష్ ప్రజల హృదయాల్లో
చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ప్రజల కు మంచి చేయడమే కుటుంబ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు ప్రజలకు మేలు చేసే ఒకే ఒక పార్టీ తెలుగుదేశం అని చెప్పారు తెలుగుదేశం జనసేన బిజెపి మరో 30 సంవత్సరాలు అధికారంలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి గ్రామీణ అధ్యక్షుడు రవి కుమార్ రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పార్థసారథి గోపవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఏ పి ఐ ఐ సి రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో భారీ స్థాయిలో విందు భోజనం
ఏర్పాటు చేశారు

డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో

డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి చైర్మన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ విజన్ ఉన్న నాయకుడని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరువాత అంతటి విజన్ ఉన్న నాయకుడిని దేశ ప్రజలు ఎప్పుడు కూడా చూడలేదన్నారు మంచికి మారుపేరుగా నిలిచిన మంత్రి లోకేష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన కోరారు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చైర్మన్ నివాసం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కోలహలం గా మారింది కాగా బద్వేలు నియోజకవర్గంలో కీలకమైన పోరుమామిళ్లలో ఇదేవిధంగా రెండు వర్గాలు వేరువేరుగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరిపారు రెండు కార్యక్రమాలకు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వేరువేరుగా హాజరయ్యారు
కాగా మన యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాము.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## హాల్లో యువతుల కోసం మెగా జాబ్ మేళా

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆధ్వర్యంలో, మంత్రి నారా లోకేష్ అన్న గారి పుట్టినరోజు సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో యువతుల కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రానిక్స్ స్కేలిన్ వర్క్స్ భాగస్వామ్యంతో ఆళ్లగడ్డలో 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా ఇందులో భాగంగా 250 మంది సెలెక్ట్ అవడం జరిగింది అని, సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ, ఇది ఒక మంచి అవకాశం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు మాట్లాడుతూ ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా మంత్రి నారా లోకేష్ అన్నగారు ఆళ్లగడ్డలో పాదయాత్ర చేసినప్పుడు కచ్చితంగా ఆళ్లగడ్డను అభివృద్ధి చేస్తానని నాకు తెలపడం జరిగిందని, ఆయన చెప్పిన మాట ప్రకారమే నేను ఆళ్లగడ్డ నిరుద్యోగ యువతీ యువకులకు 5000 ఉద్యోగాలు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరూ లేకుండా చూసుకుంటానని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..ఆళ్లగడ్డకు ఇంకా మరెన్నో పరిశ్రమలు తీసుకొని వస్తానని, మంత్రి నారా లోకేష్ అన్నగారు మనకు ఎంతో అండగా ఉండి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎంతగానో దోదపడుతున్న మంత్రి నారా లోకేష్ అన్న గారికి ఆళ్లగడ్డ ప్రజలు మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్?లో ఘనంగా వసంత పంచమి వేడుకలు
?బద్వేలు: స్థానిక సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాధిదేవత అయిన శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.
?ముఖ్య విశేషాలు:
?సరస్వతీ పూజ ఉ హోమం: వసంత పంచమి సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా హోమం మరియు శాంతి పూజలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, ధూప దీప నైవేద్యాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందరికీ సద్బుద్ధి కలగాలని ఈ హోమం నిర్వహించారు.
?అక్షరాభ్యాసం: ఈ శుభ ముహూర్తాన చిన్నారులకు 'అక్షరాభ్యాసం' కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసాన్ని ప్రారంభించే చిన్న పిల్లల చేత పలకపై ఓంకారమును దిద్దించి, అక్షర లోకంలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.
?సాంస్కృతిక కార్యక్రమాలు: విద్యార్థులు సరస్వతీ స్తోత్రాలు మరియు భక్తి గీతాలను ఆలపించారు. వసంత పంచమి ప్రాముఖ్యతను, చదువు యొక్క విశిష్టతను ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.
?యాజమాన్యం సందేశం:
"విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశ్యం. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులందరూ విద్యా రంగంలో రాణించాలని కోరుకుంటున్నాము" అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పేర్కొన్నారు.
?ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పిల్లల విద్యా హక్కు పరిరక్షణ కార్యక్రమం




**హొలగుంద ఉదయం న్యూస్ మండల పరిధిలో**

సమ్మతగేరి శుక్రవారం గ్రామంలో "పిల్లలను అన్ని పనుల నుండి విముక్తి చేద్దాం -- విద్యా హక్కును రక్షిద్దాం" అనే నినాదంతో ఎం.వి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి అవగాహన కార్యక్రమం విద్యా హక్కు చట్టం--2009 ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండాలని తెలిపారు. పిల్లల చేత ఏ విధమైన పనులు చేయించడమూ చట్టరీత్యా నేరమని గ్రామస్తులకు వివరించారు. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు హెడ్?మాస్టర్ అనిల్ కుమార్, శివప్రసాద్ నాయక్, ఎం.వి. ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ సేవ్యా నాయక్, యువ సభ్యులు ప్రతాప్, అలాగే ఎం.వి. ఫౌండేషన్ గ్రామ నిర్వాహకులు ముల్లా సాబ్, శేకన్న, భారతి, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు. పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి విద్యా హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**(అరకులోయ ఉదయం న్యూస్)**




పద్మాపురం సెగ్మెంట్2 రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి కిల్లో ముక్తా ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఎంపీటీసీ కిల్లో ముక్త మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ విజన్ ఉన్న నాయకుడని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరువాత అంతటి విజన్ ఉన్న నాయకుడిని దేశ ప్రజలు ఎప్పుడు కూడా చూడలేదన్నారు మంచికి మారుపేరుగా నిలిచిన మంత్రి లోకేష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన కోరారు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కోలహలం గా మారింది నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరిపారు కార్యక్రమాలకు టిడిపి పద్మాపురం ఎంపీటీసీ కిల్లో ముక్త హాజరయ్యారు
కాగా మన యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా
లోకేశన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వారి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి పురస్కరించుకొని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల చేత సుభాష్ చంద్రబోస్ కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేయించారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడినటువంటి ముఖ్య నాయకుడని, ఆజాద్ హిందూ పౌజ్ నేత జైహింద్ స్ఫూర్తి దాత సుభాష్ చంద్రబోస్ అని, స్వతంత్ర భారతం మన స్వప్నంగా బలంగా నమ్మి ప్రతి భారతీయుడు ఒక సైనికుడిగా మారి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించాలని నాకు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని అందిస్తానని పిలుపునిచ్చి ఆ దిశగా భారత సైన్యాన్ని తయారు చేసుకొని బ్రిటిష్ వారిని వణుకు పుట్టించి మన దేశం నుండి బ్రిటిష్ వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చి బ్రిటిష్ వారిని గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో ఒక కీలక ఘట్టంగా మారి మన స్వేచ్ఛను మనమే తీసుకోవాలని దేశభక్తి రగిలించి పరాక్రమ ధైర్యం సంకల్పం దేశభక్తి నిలువెత్తు రూపం సుభాష్ చంద్రబోస్ వారి జీవిత చరిత్ర నేటి విద్యార్థులకు ఆదర్శం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హుసేని, మహాలక్ష్మి, ఖైరుని సాబేగం, బిందు, షబానా, విజయలక్ష్మి, భాగ్యశ్రీ, విజయ మాధవి, శ్రావణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జన సంద్ర మైన కమ్మవారిపల్లె

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారిపల్లెకు చెందిన టిడిపి యువ నాయకులు చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలను తిలకించేందుకు మారుమూల గ్రామాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా కమ్మవారిపల్లెకు తరలివచ్చారు వీరి సమూహంతో కమ్మవారిపల్లె ఒకసారిగా జనసంద్రంగా మారిపోయింది మహిళలు సైతం ఆనంద డోలికల్లో తెలియాడుతూ ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు శుక్రవారం పోరుమామిళ్ల మండలంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కమ్మవారిపల్లెలో చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిసిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనసంద్రం చూస్తుంటే నోట మాట రావడం లేదని రైతు కుటుంబం నుండి తాను రాజకీయాల్లోకి వచ్చానని పార్టీలో పని చేసే వారందరికీ తన సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామన్నారు అనంతరం చెరుకూరి రవి కుమార్ తో కలిసి టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళల మధ్య మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ జన సమూహంతో ర్యాలీ నిర్వహించారు తదనంతరం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల నుండి తరలివచ్చిన కార్యకర్తలకు నాయకులకు ఈ కార్యక్రమాలకు వేల సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు హైదరాబాదు నెల్లూరు నుంచి వచ్చిన జబర్దస్త్ కళాకారులు తమ కళా ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగుమండలాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు........

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో వసంత పంచమి పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో సరస్వతి హోమం ప్రతాప్ శర్మ ఆధ్వర్యములో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ హోమ యాగంలో ఎస్బిఐ సీనియర్ అసిస్టెంట్ హరి ప్రసాద్ ధర్మపత్ని దివ్యశ్రీ , మల్లిఖార్జున గుప్త ధర్మపత్ని శివాని , మధుసూదన్ రెడ్డి ధర్మపత్ని శోభారాణి పాల్గొన్నారు. శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలల్లోని ఆచార్యులు, మాతాజీలు, పాలకమండలి సభ్యులు, సిబ్బంది కార్యక్రమాల్లో పాలు పంచుకొన్నారు.
సరస్వతీ దేవికి విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పవిత్ర మాఘ మాసంలోని వసంత పంచమి శుభ సమయంలో అక్షరాలను అర్చిస్తుంటే చక్కటి విద్య అందుతుందని భావన. అందుచేత చాగలమర్రి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షుడు మేడా ప్రభాకర్ , కార్యదర్శి ఆర్ సి సుబ్బారావు గుప్త , సహ కార్యదర్శి సుంకు రాజేష్ , యం.ఈ. ఓ అనురాధ , ప్రధానాచార్యులు ప్రసాద్ రావు , ఆచార్య బృందం , మాతాజీలు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే నివాసంలో యువనాయకులు, యువగళం రథసారథి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ--ఎలక్ట్రానిక్స్--విద్య--హెచ్?ఆర్ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు శాసనసభ్యులు గౌ. శ్రీ డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.బి

అనంతరం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ( జిహెచ్ఎస్) లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే, అనాథ పిల్లలు మరియు పేద ప్రజల కోసం భోజన ఏర్పాట్లు చేశారు మరియు నందవరం మండల కేంద్రంలో పేదలకు, వృద్ధులకు ఉచితంగా చీరలు, దుప్పట్లు, వికలాంగులకు బట్టలు పంపిణీ చేసి లోకేష్ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా అర్థవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ నారా లోకేష్ గారు యువత ఆశల ప్రతీకగా, స్పష్టమైన దూరదృష్టితో, సాంకేతికతను ప్రజాసేవకు అనుసంధానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ప్రశంసించారు. విద్య, ఉపాధి, ఐటీ రంగాల్లో తీసుకుంటున్న సంస్కరణలు భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్?కు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ గారు, ఏఎంసీ చైర్మన్, మూడు మండలాలు మరియు పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పీఏసీఎస్ సభ్యులు, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సభ్యులు, క్లస్టర్ ఇన్?చార్జీలు, బూత్ కన్వీనర్లు, గ్రామ ఉ వార్డు నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువతలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

క్యాన్సర్ రేట్ పెరిగిందని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రధానంగా 50 ఏళ్లకంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో క్యాన్సర్ కేసులు పెరిగాయని స్పష్టం చేసింది. నెట్‌వర్క్ ఓపెన్‌లో ఇటీవల ప్రచురించిన అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు పెరిగాయాని స్పష్టం చేసింది. అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపింది. పెద్దప్రేగు క్యాన్సర్‌తో సహా జీర్ణశయాంతర క్యాన్సర్‌లు, అన్ని రకాల క్యాన్సర్‌ల కంటే.. 14.80% ఎక్కువగా పెరుగుతున్నాయి. పరిశోధన ఏమి గుర్తించింది.. ఈ పరిశోధనలో 2010 నుంచి 2019 మధ్య కాలంలో 50,000కు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. దీనిలో 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న క్యాన్సర్ పేషెంట్స్‌పై ముందస్తుగా దృష్టి సారించింది. ఈ కాలవ్యవధిలో 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో క్యాన్సర్ రేటు పెరిగిందని గుర్తించారు. ఇది సంవత్సరానికి సగటున 0.28% పెరుగుదల ఉంది. అపెండిక్స్ క్యాన్సర్ కేసులు 252% పెరిగాయి, పిత్త వాహిక క్యాన్సర్లు 142% పెరిగాయి, గర్భాశయ క్యాన్సర్లు 76% పెరిగాయని ఈ అధ్యయనంలో గుర్తించారు.

**మహిళల్లో ఎక్కువ..**

మహిళల్లో సగటున 4.4% క్యాన్సర్ కేసులు పెరిగినట్లు ఈ అధ్యయనంలో గుర్తించారు. అయితే పురుషులలో 4.91 శాతం క్యాన్సర్ రేట్ తగ్గింది. యాభై ఏళ్లు పైబడిన వారిలో క్యాన్సర్ నిర్ధారణ రేట్లు తగ్గాయని గుర్తించారు. ముప్పైల్లో... క్యాన్సర్ రేటు పెరిగిందని కనుగొన్నారు. యువకులలో జాతి ఆధారంగా పరిశీలించినప్పుడు.. అమెరికన్-ఇండియన్ లేదా అలాస్కా స్థానికులు, ఆసియన్లలో క్యాన్సర్ రేటు ఎక్కువగా ఉంది. శ్వేతజాతీయులలో వృద్ధి రేట్లు స్థిరంగా

# బెండకాయల్ని రెగ్యులర్‌గా తింటే...



బెండకాయలు.. వీటిని ఎక్కువగా తింటారు. ఈ కూరగాయతో కూర, సాంబార్, రసం ఇలాచేసుకుని తింటారు. ఎక్కువగా వీటిని కూరలా చేసుకుని తింటారు. అయితే, వీటిని రెగ్యులర్‌గా తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో పూర్తిగా తెలుసుకోండి.

పోషకాలు.. బెండకాయలో విటమిన్ ఎ ఉంటుంది. కాబట్టి, ఇది కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. అదే విధంగా విటమిన్ కె స్ట్రోక్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో కాల్షియం ఉంటుంది. ఇవి ఎముకలు, దంతాల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాదు, ఇందులో మెగ్నీషియం ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



క్యాన్సర్ కణాలు.. బెండకాయలు బాడీలో మంటను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాల్లో మంటని తగ్గిస్తాయి. ఇది శరీరం నుండి ఫ్రీ రాడికల్స్ తొలగించడంలో, శరీరంలో మంటను తగ్గించంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా, బెండకాయల్లో క్యాన్సర్ కణాలను చంపి, వాటిని అభివృద్ధి చెందకుండా చేసే సామర్థ్యం ఉంది. కాబట్టి. వీటిని తీసుకోండి.





కొలెస్ట్రాల్ తగ్గడం.. కొలెస్ట్రాల్‌తో ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుంది. అందుకే ఫైబర్ ఎక్కువగా ఉన్న బెండకాయల్ని తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఎందుకంటే ఫైబర్ తీసుకుంటే కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, ఎక్కువగా తినరు. బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.



జీర్ణ సమస్యలు.. నేటి కాలంలో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడతారు. అలాంటి వారికి గుండెల్లో మంట, ఎక్కువగా ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. కానీ, జీర్ణ సమస్యల్ని తగ్గించడంలో బెండకాయలు బాగా పనిచేస్తాయి.

జిగురు తగ్గాలంటే.. అదే విధంగా, బెండకాయల్ని వండడానికి చాలా మంది ఇష్టపడరు. అందుకు కారణం. అందులో జిగురు ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే వీటిని ముక్కలుగా కట్ చేసి కాసేపు ఫ్యాన్ కింద ఆరబెట్టండి. ఆ తర్వాత దీనిని వండండి. అదే విధంగా, వీటిని వండే ముందు కాసేపు ఫ్రై చేయండి. దీంతో జిడ్డు అనేదే ఉండదు.



శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో పండ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే ఆయా సీజన్లలో.. దొరికే పండ్లను తప్పక తినాలని నిపుణులు సూచిస్తారు. పండ్లలో మనకు మేలు చేసే విటమిన్లు, పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫోలిక్ యాసిడ్, సూక్ష్మపోషకాలు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. అయితే, ఆరోగ్యానికి మంచిదని పండ్లు అతిగా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా, అధిక కేలరీలు, ఫైబర్, గ్లూకోజ్ అధికంగా ఉండే పండ్లు తప్పుడు కలయికతో రోజులో తప్పుగా తీసుకుంటే, అది బరువు పెరగడానికి, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోండి..

# త్వరగా బరువు తగ్గుతారు..



బరువు తగ్గాలనుకునే వారు, కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు.. లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోవాలని సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ఎ.ఎస్. రోహిణి పాటిల్, అన్నారు. మీ డైట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే.. బెర్రీలు, చెర్రీస్, యాపిల్స్, బేరి, దానిమ్మ వంటి పండ్లు తీసుకోండి. ఈ పండ్లు చక్కెరను రక్తప్రవాహంలోకి మరింత నెమ్మదిగా విడుదల చేస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, బరువు పెరగడానికి దోహదపడే స్పైక్‌లను నిరోధించడంలో సహాయపడతాయి.

ప్రొటీన్‌తో మిక్స్ చేసి తీసుకోండి.. మీరు పండ్లను సమతుల్యంగా, సంతృప్తికరంగా చేయడానికి, వాటిని ప్రొటీన్‌తో కలిపి తీసుకోవాలి. గ్రీక్ పెరుగు, కాటేజ్ చీజ్ పండ్లతో, నట్స్ వంటి ప్రొటీన్ రిచ్ ఫుడ్స్‌తో పండ్లు తీసుకుంటే.. ఆకలి కంట్రోల్‌లో ఉంటుంది, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.



ఖాళీ కడుపుతో తినొద్దు.. పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉన్నా.. వాటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నివారించడానికి, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు తృణధాన్యాలు కలిగి ఉన్న సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తినండి. పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినా, వీటిలో సహజ చక్కెరలు, కేలరీలు అధికంగా ఉంటాయి. మీరు బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, పోర్షన్ కంట్రోల్‌లో ఉంచుకోండి. సిఫార్సు చేయబడిన సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి, రోజంతా వివిధ రకాల పండ్లను ఆస్వాదించండి.



పండ్లు మీదే ఆదారపడకండి.. మీ డైట్‌లో కేవలం పండ్లు మాత్రమే తీసుకుంటే ఆరోగ్యానికి హాని జరుగుతుంది. అదనపు పోషకాలు, ఫైబర్ కోసం మీ భోజనంలో చేర్చుకోండి. ముక్కలు చేసిన పండ్లను సలాడ్‌లకు జోడించండి, స్మూతీస్‌లో కలపండి, తృణధాన్యాలు లేదా వోట్మీల్ కోసం టాపింగ్స్‌గా ఉపయోగించండి.



# ఎక్సర్‌సైజ్ తర్వాత స్నానం చేస్తున్నారా.. ఈ టిప్స్ మీకోసమే..



చెమటలు కక్కే వర్కౌట్ చేశాక చాలా మంది ఏంచక్కా స్నానం చేస్తారు. దీంతో హ్యాపీగా రిలాక్స్ అయినట్లుగా ఫీల్ అవుతారు. జిమ్ వెళ్ళి వచ్చాక స్నానం చేస్తే బాడీ పెయిన్స్ కూడా తగ్గుతాయి. మరి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

వర్కౌట్ తర్వాత.. ఫుల్ బాడీ వర్కౌట్ తర్వాత చల్లని, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల బాడీ త్వరగా రికవరీ అవుతుంది. మనం జిమ్‌కి వెళ్ళినా, ఇంట్లోనే వర్కౌట్ చేసినా.. కండరాల్లో మార్పులు వస్తాయి. నొప్పులు కూడా ఉంటాయి. అయితే ఈ సమస్యల్ని తగ్గించేందుకు వర్కౌట్ తర్వాత రెస్ట్ అవసరం. స్నానం చేస్తే ఆ విశ్రాంతి మీకు లభిస్తుంది.

చెమట దూరం.. అయితే, వర్కౌట్ చేసినప్పుడు చాలా మంది చెమటలు పట్టి ఇబ్బందిగా ఫీల్ అవుతారు. అలాంటప్పుడు ఆ సమస్యని దూరం చేసేందుకు, చర్మ సమస్యలు దూరమవ్వడానికి స్నానం చేయడం మంచిది. స్నానం చేస్తే శారీరకంగా, మానసిక రిలాక్స్ అవుతుంది. హ్యాపీగా నిద్రపడుతుంది.

ఐస్ బాత్.. వర్కౌట్ తర్వాత ఐస్ బాత్ చేయడం చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల నొప్పులు తగ్గుతాయి. శరీరంలో మంటను తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగ్గా చేస్తుంది. దీంతో నొప్పులు తగ్గిపోతాయి. వర్కౌట్ చేసినప్పుడు అయిన గాయాలు, కాళ్ళు, చేతుల నొప్పుల నుంచి ఐస్ బాత్ హెల్ప్ చేస్తుంది. అయితే, మన దేశంలో ఇంకా ఐస్ బాత్ గురించి ఎవరికీ తెలియదు. దీనిని మీరు ట్రై చేయాలంటే ముందుగా డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వాలి.



వేడినీటితో స్నానం.. ఇక వర్కౌట్ తర్వాత వేడి నీటితో స్నానం చేస్తే లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. గోరువెచ్చని నీరు కండరాలు, కీళ్ళ నొప్పులని తగ్గిస్తుంది. రక్తప్రసరణని మెరుగ్గా చేస్తుంది. అలాగే కండరాలకి అవసరమైన ఆక్సీజన్ లభిస్తుంది. ఇవే కాకుండా వేడి నీటితో స్నానం చేస్తే బీపి తగ్గుతుంది.



నష్టాలు.. వేడి నీటితో స్నానం చేస్తే శరీరంలో మంట తగ్గదు. వాపులు పెరుగుతాయి. వేడి నీటితో స్నానం చేస్తే బాడీ



డీహైడ్రేట్ అవుతుంది. గుండె జబ్బులు ఉన్నవారికి అస్సలు మంచిది కాదు. కాబట్టి, ముందుగా అసలు ఏ నీటితో స్నానం చేయాలనేది మీ డాక్టర్‌ని కలిసి కనుక్కోవడం మంచిది.

# కొవ్వులు మిమ్మల్ని ఆరోగ్యంగా ంచుతాయ్..









మీరు తినాల్సిన ఫుడ్స్ ఇవే..!

కొవ్వు.. అనగానే మన ఆరోగ్యానికి చెడు చేస్తుంది, అనే అలోచనలో ఉంటాం. అయితే, శరీరం కొవ్వును ఒక ఇంధనంలా ఉపయోగించుకుం టుంది. కొవ్వు చర్మం అడుగున, అవయవాల్లోనూ, ప్రతీ కణం చుట్టూరా కొవ్వు కణజాలం స్టోర్ అయి ఉంటుంది. మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ ఉంటుంది. జీవక్రియలకు ఊతమిచ్చే ఎన్నెన్నో హార్మోన్ల ఉత్పత్తిని కొవ్వు ప్రేరేపిస్తుంది. కణ నిర్మాణం కొవ్వులో కరిగే విటమిన్ల శోషణలో కొవ్వు కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, మన డైట్ సరిపడా ఫ్యాట్స్ కూడా తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఇది మితిమీరితేనే అనర్థాలకు దారితీస్తుంది.

కొవ్వులో రకాలు.. సంతృప్త కొవ్వులు.. ఈ కొవ్వులు సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ఘనరూపంలో ఉంటాయి. ఇవి ఎక్కువగా మాంసం, పాలు వంటి జంతు ఉత్పత్తులలో, కొబ్బరి నూనె, పామాయిల్ నూనెలో కనిపిస్తాయి. సంతృప్త కొవ్వులను మితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తిన్నారు. ఇవి ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె సమస్యల ముప్పును పెంచుతుంది.

మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. ఈ కొవ్వులు గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉంటాయి. ఆలివ్ నూనె, అవకాడోలు, నట్స్‌లో ఇవి కనిపిస్తాయి. ఈ కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి హెల్తీ ఫ్యాట్స్, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మన డేట్‌లో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. వీటిలో ఒమేగా -3, ఒమేగా -6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కూరగాయల నూనెలు, నట్స్‌లో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ట్రాన్స్ ఫ్యాట్స్.. ఇవి హైడ్రోజనేషన్ అనే ప్రక్రియ ద్వారా కృత్రిమంగా ఏర్పడే కొవ్వులు. ఇవి కొన్ని ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫ్రైడ్ ఫుడ్స్‌లో కనిపిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ ఆరోగ్యానికి హాని చేస్తాయని, గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. వీటికి దూరంగా ఉండటమే మేలు అని సూచిస్తున్నారు. శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మన ఆహారంలో సంతృప్త, ట్రాన్స్‌ఫ్యాట్‌లను మితంగా తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. చాలా వరకు అసంతృప్త కొవ్వులను తీసుకోవాలని అంటున్నారు.



ఒక రోజులో ఎంత ఫ్యాట్ తీసుకోవచ్చు.. ఎంత కొవ్వు తీసుకోవాలనేది.. వ్యక్తిగత ఆహార అవసరాలుపై ఆధారపడి ఉంటుంది. మీ రోజువారి కేలరీ ఇన్‌టేక్‌లో 20-35 శాతం వరకు ఫ్యాట్స్ ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను తగ్గించి.. మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలి. ఉదాహరణకు, మీరు 2,000 కేలరీల ఆహారం తీసుకుంటే, మీరు దాదాపు 40-55 గ్రాముల కొవ్వును తీసుకోవచ్చు.

ఇవి బెస్ట్ ఆప్షన్.. అవకాడోలు, నట్స్, విత్తనాలు,కొవ్వు చేపలు (సాల్మన్, మాకేరెల్, సార్డినెస్) వంటి అసంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉన్న నూనెలను వంట చేయడానికి, డ్రెస్సింగ్ కోసం ఉపయోగించండి.

పోర్షన్ కంట్రోల్ చేయండి.. ఫ్యాట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీని దృష్టిలో ఉంచుకుని మితంగా తీసుకుంటేనే మేలు. సిఫార్సు చేసి సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి ఉండండి. ఆహారంలో సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను పరిమితం చేయండి. వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండండి.

ఎక్కువగా తింటే.. ప్రమాదమే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఆహారంలో కొవ్వు ఎక్కువగా తీసుకుంటే.. ఊబకాయం, గుండె సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొవ్వు ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్, అలాగే లివర్ సమస్యలపై ప్రభావం చూపే గట్ ఆరోగ్యం, జీవక్రియను కూడా ప్రభావితం అవుతుంది.



# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

**అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న**

**హైదరాబాద్:** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశం చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.




# మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల కోత

**మిర్యాలగూడ బీసీ జేఏసీ నేత ఆరోపణ**

మిర్యాలగూడ: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ప్రభుత్వ చర్యను నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కళ్లకు నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమించనున్నట్లు చెప్పారు. కావునా ఇప్పటికైనా బీసీలంతా పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాల్లో ఎన్నికల బరిలో దిగాలన్నారు. బీసీల ఓట్లు బీసీలకు వేసుకుని జనాభా దామాషా ప్రకారం మనమెంతో మనకంత వాటా సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షుడు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల పక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల పక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న

ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.

# ఏడాదిపాటు జగన్ బస్సుయాత్ర...!

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఏడాది పాటు బస్సుయాత్ర నిర్వహించబోతున్నాట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయానికి గురైన ఆయన ఇప్పుడిప్పుడే ఆ పరాభవాన్ని మరిచిపోయి వచ్చే ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించడానికి ఆయన యత్నిస్తున్నారు. అయితే.. ఏడాదిన్నర నుంచి కూటమి ప్రభుత్వం ఆయనకు ఎటువంటి అవకాశాలు ఇవ్వడం లేదు. ఓడి తరువాత ఆయనకు కొన్నే అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం విషయంలో ఆయన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం నిర్మించాల్సిన మెడికల్ కళాశాలలను ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టడంపై ఆయన పార్టీ కోటి సంతకాల సేకరణను నిర్వహించింది. అది తప్ప ఈ ఏడాదిన్నరలో ఆయన చేసిందేమీ లేదు. అప్పుడప్పుడు బెంగుళూరు నుంచి విజయవాడకు వచ్చి సుధీర్ఘ ప్రెస్‌మీట్ నిర్వహించడం, దానిలో ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడం తప్ప మరేమీ చేయడం లేదు. ఆయ?న ప్రెస్ మీట్ వల్ల పార్టీకి మైలేజ్ రాకపోగా..లేని కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. దీన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు తట్టుకోలేకపోతున్నారు. ఈయన ప్రెస్‌మీట్ నిర్వహించిన ప్రతిసారీ..అధికారపార్టీకి ఏదో ఒక ఆయుధాన్ని అందిస్తున్నార?ని, ఆయన ప్రెస్‌మీట్‌లు పెట్టకపోతేనే మంచిదనే అభిప్రాయం వారిలో ఉంది. అయితే..నేరుగా ఆయనకు ఎవరూ చెప్పలేక..మౌనంగా భరిస్తున్నారు. అయితే...జగన్ ప్రజల్లో ఉంటే పార్టీకి మేలు జరుగుతుందని, నేరుగా ఆయన ప్రజల మధ్యకు వెళ్లాలని వారు కోరుకుంటున్నారు. తాను త్వరలో పాదయాత్ర చేస్తానని ఆయన పార్టీ శ్రేణులకు చెబుతున్నారు. కానీ..దానికి చాలా సమయం పడుతుందని, ఆలోపు ప్రజలను కలుసుకునేందుకు ఏదైనా కార్యక్రమం నిర్వహించాలని వారు కోరుతుండడంతో ఇప్పుడు బస్సుయాత్ర నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నారంటున్నారు. అయితే..ఇది ఏడాదిపాటు సాగుతుందని చెబుతున్నారు. వాస్తవానికి ఈ జనవరిలోనే ఆయన ఈ బస్సు యాత్రను ప్రారంభించాలి. అయితే..ఎందుకో అది వాయిదా ప?డింది. అయితే..ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ యాత్ర ఉంటుందంటున్నారు. తమ నేత రోడ్డు మీదకు వస్తే ప్రజలు తండోపతండాలుగా వస్తారని, అదే ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తుందనే భావన వైకాపాలో ఉంది. ఇప్పటికే ఈ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్‌తో పాటు, ఆయన పార్టీ నేతలూ విశ్వసిస్తున్నారు.

# పాలమూరు జిల్లాలో వేడెక్కిన మున్సిపల్ పోరు

**రిజర్వేషన్ల ఖరారుతో రంగంలోకి ఆశావహులు**

**సిఎం సొంత జిల్లా కావడంతో ప్రత్యేక దృష్టి**

**అన్ని పార్టీల్లోనూ గెలుపుపై ఆశాభావం**



మహబూబ్‌నగర్: ఉమ్మడి పాలమూరు జిల్లాపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. సిఎం సొంత జిల్లా కావడంతో పాటు, ఇప్పుడు ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. తచూ జిల్లాలో ఏదో ఒక పనిమీద పరుగులు పెడుతున్నారు. దీంతో ఈ ఉమ్మడి జిల్లా మున్సిపాలిటీలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు మున్సిపాలిటీలు ఉండగా.. జడ్చర్ల పాలకవర్గం పదవీ కాలం ఇంకా పూర్తి కాలేదు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లోని భూత్పూర్, దేవరకద్ర, కోస్గి, మద్దూరు, మక్తల్, నారాయణపేట మున్సిపాలిటీలు, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ గెలుపు బాధ్యతలను జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు అప్పగించింది. మంత్రి దామోదరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ బాధ్యతలను అప్పగించింది. ముందుగా ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని లీడర్లతో సమావేశం కానున్నారు. వార్డులు, డివిజన్లలో పార్టీ పరిస్థితి, ప్రతిపక్షాల బలాలు, బలహీనతలపై చర్చించనున్నారు. పార్టీ నుంచి పోటీకి ఎవరు ఆసక్తి చూపుతున్నారు. ఏయే స్థానాల్లో లీడర్ల మధ్య పోటీ ఎక్కువగా ఉంది. అక్కడ ఎవరిని బరిలోకి దింపితే గెలిచే అవకాశం ఉంది. ఎవరిని నిలపాలి..ఎవరిని తప్పించాలి.. రెబల్స్ ఉంటే వారిని బుజ్జగించి.. ఇతర అవకాశాలు కల్పించేలా హైకమాండ్ నుంచి హామీలు ఇప్పించే ప్రయత్నాలు చేయనున్నారు. దీనికితోడు వార్డులు, డివిజన్ల వారీగా ఎప్పటికప్పుడు ప్రజానాడిని, అక్కడి పరిస్థితులను లీడర్లతో సమీక్షించనున్నారు. అసరమైతే రెండు, మూడు డివిజన్లకు ఒక లీడర్‌ను ఇన్ చార్జీగా నియమించే అవకాశాలు ఉన్నాయి. వార్డులు, డివిజన్లలో పర్యటిస్తూ పార్టీ క్యాండిడేట్లను గెలిపించే బాధ్యతను తీసుకోనున్నారు. ఇకపోతే పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పలుచోట్ల సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించి, ఖర్చులను వార్డు లీడర్లు భరించారు. నడిగడ్డలో ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ సమావేశాలు

నిర్వహించి మున్సిపల్ ఎన్నికలకు క్యాడర్ ను సిద్ధం చేసింది. బీజేపీ నాయకులు కూడా ప్రతిరోజు మీటింగ్ లు పెట్టుకుంటూ కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు ఇప్పటికే రెండుసార్లు సమావేశాలు నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. గద్వాలలో 37 వార్డులు, అయిజలో 20 వార్డులు, అలంపూర్ లో 10, వడ్డేపల్లిలో 10 వార్డులు ఉన్నాయి. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల వేడి మొదలు అయింది. ఇప్పటికే కొన్ని చోట్ల వివిధ పార్టీల నుంచి పోటీలో ఉండే అభ్యర్థులు వార్డులో ప్రభావం చూపే ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. కుల సంఘాలు, యూత్ లీడర్లను కలిసి తమకు మద్దతు తెలియజేయాలని కోరుతున్నారు. గెలుపే లక్ష్యంగా పోటాపోటీగా ప్రచారం చేయడంతో పాటు నజరానాలు పంపిణీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గద్వాల మున్సిపాలిటీలో మూడు పార్టీలు బలంగా ఉండడంతో ఎక్కువ స్థానాలు గెలుపొంది

చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అందరూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, ఆలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీల్లో కూడా పోరు రసవత్తరంగా మారనుంది. వార్డుల్లో పోటీ చేసేందుకు ప్రతి వార్డుకు ముగ్గురిని ఎంపిక చేసి వారి పేర్లను హైకమాండ్‌కు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లోకల్‌గా ఎలాంటి ఇబ్బంది లేకుండా హైకమాండ్ ఎంపిక చేసేలా చూస్తున్నారు.

# గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు




**యుద్ధ విమానం మొహరించేందుకు సిద్ధమైన అమెరికా**

**తాజా పరిణ్యామాలతో సర్వత్రా ఆందోళన**

వాషింగ్టన్: గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తోంది. తాజాగా ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం వద్ద యుద్ధ విమానాన్ని మోహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ చేసిన ప్రకటన ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ పరిణామాలతో గ్రీన్‌లాండ్ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. ట్రంప్ ఏ క్షణాన ఏ ప్రకటన చేస్తారో, ఏ చర్యలు తీసుకుంటారోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది .గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకోవాలనే అమెరికా ఆశలను ఉద్దేశిస్తూ.. ఫ్రాన్స్ బహిరంగ విమర్శలు చేసింది. అమెరికా, కెనడా సంయుక్త రక్షణ సంస్థ అయిన 'నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్' తాజాగా గ్రీన్‌లాండ్‌కు సంబంధించి తమ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. త్వరలోనే తమ సైనిక విమానం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు చేరుకుంటుందని అందులో వెల్లడించింది. ఈ ప్రాంతంలో రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన తమ దీర్ఘకాల ప్రణాళికల్లో భాగంగా ఈ మోహరింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. కెనడా, డెన్మార్క్ రాజ్యం సమన్వయంతో ఈ కార్యకలాపాలు జరగనున్నాయని, గ్రీన్‌లాండ్ ప్రభుత్వానికి దీని గురించి ముందుగానే సమాచారం అందించామని నోరాడ్ తెలిపింది. అయితే దీనిపై డెన్మార్క్ నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. అమెరికా దుందుడుకు చర్యల నేపథ్యంలో డెన్మార్క్ పెద్ద సంఖ్యలో అదనపు బలగాలను గ్రీన్‌లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బలగాలు, సైనిక పరికరాలను మోసుకెళ్లిన అనేక విమానాలు సోమవారం గ్రీన్‌లాండ్‌కు చేరుకున్నాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు దృష్టిసారించారనే దానిపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భవిష్యత్తులో రష్యా నుంచి వచ్చే ముప్పు నుంచి కాపాడుకోవడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై ఫ్రాన్స్ విదేశాంగ శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేసింది. 'ఏదోఒక రోజు మంటలు చెలరేగితే.. అగ్నిమాపక సిబ్బంది రావాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడే ఇంటిని తగలెట్టేయడం మంచిది. ఏదో ఒకరోజు కారుకు ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఇప్పుడే కారుకు యాక్సిడెంట్ చేయడం మంచిదని అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఇక, గ్రీన్‌లాండ్ సాధించుకునేందుకు అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలపై ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి రోలాండ్ లెస్కూర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలు ఈయూ, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య, ఆర్థిక సంబంధాలను ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు.

# శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

**విచారణలో దూకుడు పెంచిన ఇడి**

**మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు**



తిరువనంతపురం: శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాం డరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.



# ప్రతిష్టాత్మక అవార్డు

కొన్ని వందల చిత్రాలకు అద్భుతమైన సంగీతాన్ని అందించి భారతీయ సినీ సంగీత చరిత్రలో తనకంటూ ప్రత్యేక పేజీని లిఖించుకున్నారు సంగీత దిగ్గజం ఇళయరాజా . భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని ప్రపంచ స్థాయి సింఫనీ ధోరణులతో మేళవించి, సినిమాల్లో భావోద్వేగాలకు ప్రాణం పోసిన సంగీత మేధావి ఆయన. గత ఐదు దశాబ్దాలకు పైగా సంగీత ప్రయాణంలో వేలాది గీతాలను స్వరపరిచిన ఆయన ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. ఈ కోవలోనే తాజాగా ఆయనకు మరో ప్రతిష్టాత్మక గౌరవం దక్కింది. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన అజంతా, ఎల్లోరా అంతర్జాతీయ చిత్రోత్సవం ఈ ఏడాది తన అత్యున్నత పురస్కారం 'పద్మపాణి' అవార్డును ఇళయరాజాకు ప్రకటించింది. ఇది ఆయన సంగీత సాధనకు, సృజనాత్మకతకు లభించిన అంతర్జాతీయ స్థాయి గౌరవంగా సినీ, సంగీత వర్గాలు అభివర్ణిస్తున్నాయి.

మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీ నగర్?లో ఏటా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన చిత్రాల వేడుకగా నిర్వహించే ఈసారి 11వ ఎడిషన్‌ను జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1, 2026 వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఫెస్టివల్‌లో అత్యంత ప్రతిష్టాత్మక గౌరవంగా భావించే పద్మపాణి అవార్డు ను ఇళయరాజాకు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ నందకిషోర్ కాగ్లివాల్, చీఫ్ మెంటర్ అంకుష్?రావ్ కదమ్, ఫెస్టివల్ గౌరవ ఛైర్మన్ అశుతోష్ గోవారికర్ సంయుక్తంగా ప్రకటించారు. పద్మపాణి అవార్డు ఎంపిక కమిటీలో ప్రముఖ సినీ విమర్శకురాలు లతికా పద్గావ్కర్ (చైర్?పర్సన్), దర్శకుడు అశుతోష్ గోవారికర్, సునీల్ సుక్తంకర్, చంద్రకాంత్ కులకర్ణి సభ్యులుగా ఉన్నారు. వారి ఏకగ్రీవ నిర్ణయంతో ఇళయరాజా పేరును ఈ గౌరవానికి ఎంపిక చేశారు. పద్మపాణి అవార్డులో ప్రత్యేక మేమెంటో, గౌరవ పత్రం, అలాగే రూ.2 లక్షల నగదు పురస్కారం ఉంటాయి. ఈ అవార్డును 2026 జనవరి 28న సాయంత్రం 5.30 గంటలకు, ఛత్రపతి సంభాజీనగర్‌లోని ఎంజీఎం క్యాంపస్‌లో ఉన్న రుక్మిణి ఆడిటోరియంలో జరిగే ప్రారంభోత్సవంలో అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ, అంతర్జాతీయ కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, సినీ ప్రియులు హాజరుకానున్నారు. ప్రారంభోత్సవం అనంతరం సాంస్కృతి ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలు ప్రోజోన్ మాల్‌లోని పీవీఆర్ ఐనాక్స్‌లో కొనసాగనున్నాయి. గత ఐదు దశాబ్దాలకుపైగా ఇళయరాజా సినీ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారు. ఇప్పటివరకు 1,500కు పైగా చిత్రాలకు నేపథ్య సంగీతం అందించడంతో పాటు, 7,000కిపైగా పాటలు స్వరపరిచారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ, మరాఠీ వంటి అనేక భారతీయ భాషల్లో ఆయన చేసిన సంగీత ప్రయాణం కోట్లాది మంది హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. నేటికీ ఆయన సంగీత కచేరీలు, కొత్త స్వరాలతో్నే శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తూనే ఉన్నారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, జానపద సంప్రదాయాలను పాశ్చాత్య సింఫనీ నిర్మాణ క్రమశిక్షణతో సమన్వయం చేయడమే ఇళయరాజా సంగీతానికి ప్రత్యేకత. సినిమాల్లో భావోద్వేగాలను మరింత లోతుగా ప్రేక్షకులకు చేరవేయడంలో ఆయనకు అసాధారణ ప్రతిభ ఉంది. కళ, కరుణ, సృజనాత్మక అంకితభావానికి ప్రతీకగా నిలిచే పద్మపాణి అవార్డును సంగీత ప్రపంచానికి ఎంతో సేవ చేసిన ఇళయరాజాకు ఇవ్వడం సరైన గౌరవమని ఎంపిక కమిటీ పేర్కొంది. అభిమానులు ప్రేమగా పిలిచే 'ఇసైగ్నాని' అనే బిరుదుకు ఆయన అర్హుడని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఇళయరాజా రాష్ట్రపతి నామినేషన్?తో రాజ్యసభ సభ్యుడిగా కూడా సేవలందిస్తున్నారు. సంగీతం, సంస్కృతి, కళలకు ఆయన చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా AIFF వేదికపై అందనున్న ఈ పద్మపాణి అవార్డు, ఆయన చిరస్థాయి కీర్తికి మరో మైలురాయిగా నిలవనుంది.



# ఛాన్స్ మిస్సయ్యాడే!

తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలుగా తనదైన స్టైల్, ప్రయోగాత్మక సినిమాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరో అక్కినేని నాగార్జున ఇప్పటికీ అదే క్రేజ్‌తో ముందుకెళు_న్నారు. రొమాంటిక్ హీరోగా మొదలై, యాక్షన్, ఫ్యామిలీ, క్లాస్, మాస్‌తో పాటు ఇప్పుడు నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. వయసు సంఖ్య మాత్రమేనని, నటనకు హద్దులుండవని ప్రతి సినిమాతో నిరూపిస్తూనే ఉన్న నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా దిశగా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

ఇలాంటి సమయంలో నాగార్జునకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన ధురంధర్ సినిమాలో విలన్ పాత్ర కోసం మొదట నాగార్జుననే సంప్రదించారట. రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రం, విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్‌గా నిలిచి ప్రపంచవ్యాప్తంగా రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ముఖ్యంగా హీరోగా రణ్‌వీర్ సింగ్ నటనతో పాటు, విలన్ పాత్రలో నటించిన అక్షయ్ ఖన్నా పెర్ఫార్మెన్స్‌కు విపరీతమైన ప్రశంసలు దక్కాయి.

అయితే ఈ విలన్ పాత్ర కోసం మొదటగా నాగార్జునకు కథ వినిపించారనే విషయం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కథ, క్యారెక్టర్ నాగ్‌కు బాగా నచ్చినప్పటికీ, అదే సమయంలో ఆయన రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన 'కూలీ', ధనుష్ నటించిన 'కుబేర' వంటి సినిమాల్లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల షూటింగ్స్ ఒకేసారి జరగడంతో, 'ధురంధర్'కు అవసరమైన డేట్స్‌ను అడ్జస్ట్ చేయడం కుదరక నాగార్జున ఈ ప్రాజెక్ట్‌ను వదులుకోవాల్సి వచ్చిందట. దాంతో దర్శకుడు ఆదిత్య థార్ చివరకు అక్షయ్ ఖన్నాను విలన్ పాత్రకు ఎంపిక చేశారని సమాచారం. అక్షయ్ ఖన్నా ఆ పాత్రకు పూర్తి న్యాయం చేశాడని విమర్శకులు ప్రశంసించినప్పటికీ, ఒకవేళ నాగార్జున ఆ సినిమాలో కనిపించి ఉంటే మరింత పవర్‌ఫుల్‌గా ఉండేదని ఆయన అభిమానులు భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు సోషల్ మీడియాలో "నాగ్ మిస్ అయిన బిగ్ ఛాన్స్" అంటూ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా నాగార్జున 100వ సినిమా కూడా భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతానికి 'King 100' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కోలీవుడ్ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. పవర్‌ఫుల్ యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కలబోసిన కథగా ఈ సినిమా ఉంటుందని నాగార్జున ఇప్పటికే వెల్లడించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో, మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగార్జున స్వయంగా నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మూడు కథానాయిక పాత్రలు ఉంటాయని టాక్. టబు, అనుష్క శెట్టి, సుస్మితా భట్ పేర్లు వినిపిస్తున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించే ఈ సినిమా 2026లో ప్రారంభం కానుందని ఇటీవల షిర్డీలో నాగ్ స్పష్టం చేశారు. తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచే ఈ 100వ సినిమా అభిమానులకు చిరకాలం గుర్తుండిపోతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# షాకయ్యాను

టాలీవుడ్‌తో పాటు సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పూజ హెగ్డే చేసిన తాజా వ్యాఖ్యలు సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టడంతో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. కెరీర్ మొదట్లోనే ఒక భారీ పాన్ ఇండియా సినిమాలో అవకాశం రావడంతో ఎంతో ఆనందంగా ఆ ప్రాజెక్ట్‌ను ఒప్పుకున్నానని పూజ తెలిపింది. కానీ షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె చెప్పింది.

షూటింగ్ జరుగుతున్న సమయంలో తన అనుమతి లేకుండానే ఆ సినిమాలో నటించిన స్టార్ హీరో తన క్యారవాన్‌లోకి వచ్చాడని పూజ వెల్లడించింది. అప్పటికే అది తనకు అసౌకర్యంగా అనిపించిందని, ఆ తర్వాత అతడు అసభ్యంగా ప్రవర్తించడంతో పూర్తిగా షాక్‌కు గురయ్యానని చెప్పింది. ఆ క్షణంలో ఏం చేయాలో అర్థం కాకపోయినా, చివరికి సహనం కోల్పోయి అతడిని లాగిపెట్టి కొట్టానని సంచలన వ్యాఖ్యలు చేసింది. అలా చేయగానే అతడు క్యారవాన్ నుంచి బయటకు వెళ్లిపోయాడని పూజ వివరించింది.

ఈ ఘటన తర్వాత ఆ హీరోతో కలిసి నటించాలనే ఆసక్తి పూర్తిగా పోయిందని, అందుకే తన సీన్స్‌ను డూప్‌తో షూట్ చేశారని తెలిపింది. అయితే ఆ హీరో ఎవరో మాత్రం ఆమె వెల్లడించలేదు. దీంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మహిళా నటులు ఇండస్ట్రీలో ఎదుర్కొనే సమస్యలపై పూజ వ్యాఖ్యలు మరోసారి చర్చను రేపుతున్నాయి.



# బాబాయ్ స్టైల్‌లో

మెగా ఫ్యామిలీకి చెందిన హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న వరుణ్ తేజ్ తాజాగా మరో విభిన్నమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దర్శకుడు మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా సినిమాపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేయగా, టైటిల్‌తో పాటు గ్లింప్స్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రానికి ' కొరియన్ కనకరాజు' అనే ఆసక్తికరమైన పేరును ఖరారు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ 'కనకరాజు' అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో ఆయన కొరియన్ భాషలో "నేను తిరిగొచ్చేశా" అంటూ డైలాగ్ చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథ ఏమై ఉండొచ్చనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.

గ్లింప్స్‌లో చూపిన విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చూస్తే ఈ సినిమా సాధారణ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా ఉండబోతుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే 'ఓజీ'లో పవన్ కళ్యాణ్ స్టైల్‌లో వరుణ్ కూడా కత్తి పట్టుకుని నరుకుతుండటం ఆసక్తి రేపుతోంది. ఇటీవల వరుస ఫ్లాపులతో కెరీర్ పరంగా కాస్త ఒడిదుడుకులు ఎదుర్కొన్న వరుణ్ తేజ్‌కు ఈ సినిమా చాలా కీలకంగా మారింది. హ్యాట్రిక్ డిజాస్టర్ల తర్వాత తన ఇమేజ్, మార్కెట్ రెండూ రిస్క్‌లో పడ్డాయన్న అభిప్రాయం ఇండస్ట్రీలో ఉంది. ఈ నేపథ్యంలో 'కొరియన్ కనకరాజు' ఆయనకు కంబ్యాక్ మూవీ అవుతుందా అనే ఆసక్తి మెగా ఫ్యాన్స్?లో కనిపిస్తోంది. గద్దలకొండ గణేష్ తర్వాత మాస్ ఎలిమెంట్స్‌కు దూరంగా ఉన్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో మళ్లీ కమర్షియల్ రూట్?లోకి వచ్చాడన్న టాక్ కూడా వినిపిస్తోంది.కథ విషయానికి వస్తే, గ్లింప్స్?లో పూర్తి వివరాలు వెల్లడించకపోయినా, ఓ ఆసక్తికర క్లూను మాత్రం ఇచ్చారు. కొరియా దేశంలో చిక్కుకున్న 'సత్య'ని అక్కడి పోలీసులు టార్చర్ చేస్తూ కనకరాజు ఎక్కడున్నాడో చెప్పమని అడుగుతారు. ఈ క్రమంలోనే ఊహించని విధంగా కత్తి పట్టుకుని కనకరాజు

# మృణాల్ రెస్పాండ్



కోలీవుడ్‌స్టార్ హీరో ధనుష్‌తో మృణాల్ ఠాకూర్ పెళ్లి ఖరారు అయిందని, ఫిబ్రవరి 14 వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కబోతున్నారనే ఊహా గానాలు సామాజిక మాధ్యమాల్లో కొంత కాలంగా వైరల్ అవుతోన్న విషయం తెలిసిందే. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు ఏడాది క్రితమే ప్రచారంలోకి వచ్చినా, వారు ఈ వార్తలను ధృవీకరించడం గానీ, ఖండించడం గానీ చేయలేదు. అప్పటి నుంచి వీరి రిలేషన్‌షిప్‌పై వార్తలు రావడం పరిపాటిగా మారింది.

గతంలో ధనుష్ హాజరైన కొన్ని బాలీవుడ్ పార్టీలలో మృణాల్ కనిపించడం, అలాగే ఆమె నటించిన 'సన్నాఫ్‌సర్దార్ 2' సినిమా వేడుకకు ధనుష్ హాజరవడం వంటి సంఘటనలు ఈ ఊహాగానాలకు తెర తీశాయి. అయితే తాజాగా తన పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు మృణాల్ ఠాకూర్. 'వచ్చే నెలలో ధనుష్‌ను వివాహం చేసుకుంటున్నారన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు.

# మిస్సయిన శ్రీలీల



టాలీవుడ్ లో కెరీర్ ప్రారంభంలోనే అన్నీ కలిసొచ్చిన హీరోయిన్ శ్రీలీల . 'పెళ్లి సందడి' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. తక్కువ టైంలోనే క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఓవైపు యంగ్ హీరోలతో నటిస్తూనే, మరోవైపు స్టార్ హీరోల పక్కన నటించే అవకాశాలు అందుకుంది. చేతి నిండా సినిమాలతో తీరిక లేకుండా గడిపింది. అయితే గత కొంతకాలంగా అమ్మడికి ఏదీ కలిసి రావడం లేదు. శ్రీలీల గతేడాది మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించింది. నితిన్ తో కలిసి చేసిన 'రాబిన్ హుడ్', కిరీటి రెడ్డికి జోడీగా నటించిన 'జూనియర్', రవితేజ సరసన నటించిన 'మాస్ జాతర' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర తీవ్ర నిరాశకు గురి చేశాయి. ఇటీవలే 'పరాశక్తి' చిత్రంతో శ్రీలీల తమిళ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. శివకార్తికేయన్ కి జంటగా నటించింది. పొంగల్ స్పెషల్ గా థియేటర్లలో రిలీజైన ఈ సినిమాకి మిక్స్ టాక్ వచ్చింది. బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో పెర్ఫార్మ్ చేయడం లేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.టాలీవుడ్ వరుస పరాజయాల తర్వాత, 'పరాశక్తి' సినిమాతో శ్రీలీల కోలీవుడ్‌లో పాగా వేస్తుందని అభిమానులు ఆశించారు. ఈ సినిమాతో ఆమె కెరీర్‌మలుపు తిరుగుతుందని ఆశించారు. తమిళ్ డెబ్యూ కావడంతో, ఎలాంటి ఫలితం వస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ తమిళంలో ఆమెకు తొలి ప్రయత్నంలో నిరాశే ఎదురైంది. అయితే 'పరాశక్తి' సినిమాతో పొంగల్ బరిలో ఫ్లాప్ అందుకున్న శ్రీలీల.. ఇదే సంక్రాంతికి మరో బ్లాక్ బస్టర్ మిస్సయింది. ఈ ఏడాది సంక్రాంతికి తెలుగులో ఐదు సినిమాలు రిలీజ్ అయ్యాయి. వాటిల్లో ' అనగనగ ఒక రాజు ' మూవీ ఒకటి. సితార బ్యానర్ లో నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరీ జంటగా నటించిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. 5 రోజుల్లోనే రూ.100 కోట్లకి పైగా గ్రాస్ రాబట్టినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే నిజానికి ఈ సినిమా శ్రీలీల చేయాల్సింది. మీనాక్షి చౌదరీ కంటే ముందు ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. కానీ ఈ ప్రాజెక్ట్ డిలే అవ్వడం, ఇతర కమిట్మెంట్స్ తో బిజీగా ఉండటం వల్ల శ్రీలీల తప్పుకోవాల్సి వచ్చింది. దాంతో మీనాక్షిని ఎంపిక చేశారు.

# ఓటీటీలోకి



స్వప్న సినిమాస్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన 'ఛాంపియన్' సినిమా క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. యువ హీరో రోషన్ మేకా హీరోగా, మలయాళ భామ అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించిన ఈ పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామాకు ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. తెలంగాణలోని బైరాన్‌పల్లి గ్రామ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత 'ఛాంపియన్' సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, కథా నేపథ్యం, నటీనటుల నటన, నిర్మాణ విలువల పరంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా రోషన్ మేకా పెర్ఫార్మెన్స్, గ్రామీణ నేపథ్యాన్ని చూపించిన విధానం ప్రశంసలు దక్కించుకున్నాయి. అయితే మంచి టాక్ ఉన్నా, భారీ అంచనాల మేరకు కలెక్షన్లు రాకపోవడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. నటీనటుల పారితోషికాలు, నిర్మాణ వ్యయాలు, ప్రచార ఖర్చులు కలిపి దాదాపు రూ.45 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రం తెరకెక్కింది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్లు రాకపోవడం సినిమాపై ప్రభావం చూపిన అంశంగా మారింది. ఇదిలా ఉండగా, 'ఛాంపియన్' ఓటీటీ విడుదలపై తాజా అప్‌డేట్ సినీ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం, ఈ పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామా జనవరి 23, 2026 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.